చిన్నకథ

"అభిసారిక"



"ఇంటికి"

శ్రీ గిడుతూరి సూర్యంగారు రచించిన చిత్రాలు ఇటీవల ఢిల్లీలో ప్రదర్శించబడినవి. ఆ ప్రదర్శనంలోని చిత్రాలే పైన ప్రకటించబడినవి

మరాటీ దండు

శ్రీ

బులుసు వేంకట రమణయ్య

అనే ఈస్టిండియా కంపెనీ వారు భారత దేశంలో స్థిర నివాసం ఏర్పరచుకొని, క్రమంగా దేశాన్ని స్వాధీనం చేసుకొనడానికి సర్వవిధాలా పని చేస్తున్న రోజులు! ఒకవైపు స్వార్థపరులైన స్వదేశ ప్రభువులు పీడిస్తూవుండగా, మరొక వైపు విదేశీయులు జనాన్ని తమ వైపు త్రిప్పుకోవడానికి అప్పుడు ఏవో ఎరలు చూపుతూ వుండే వారు. కాని ప్రజల కష్ట సుఖాలను గమనించడానికి ఇటు స్వదేశ ప్రభువులు గాని, అటు కంపెనీ వారు కాని పూనుకోవటం లేదు. అందువల్ల బందిపోటు దొంగల ముఠాలు, గ్రామాలమీద పడి, ఇళ్లు కొల్లగొట్టడమూ, యువతులను భంగ పరచడమూ, తమకు లోబడని వారిని హత్య చేయడమూ, కొన్నిచోట్ల గ్రామాలకు గ్రామాలనే దగ్ధం చేసి, జనులందర్నీ చంపివేయడమూ జరుగుతూ వుండేది. ఈ దొంగల గుంపులలో పిండారీ దండూ, మరాటీ దండూ చాలా పేరు పడినవి. వాని పేరు వింటేనే ఎంత ధైర్యవంతుల కయినా గుండెలు కొట్టుకునేవి. ఆ ముఠాలు ఈ దేశం, ఆ దేశం అనే విచక్షణ లేకుండా దక్షిణ ప్రాంతం అంతటా తిరుగుతూ దిగ్విజయ యాత్ర సాగించేవి. పెద్ద ఎట్టదాల మీద పడితే అక్కడ ఆయుధాలు ధరించి ఎదిరించే వారు ఉండవచ్చునని, అందువల్ల తమకు అపాయం కలుగ వచ్చునని, తంచి వారు సర్వ సాధారణంగా నిరాయుధులూ, భయస్వభావులూ అయిన గ్రామీణులమీదనే పడుతూ వుండేవారు.

కొల్లగొట్టిన వారికి కొంత ప్రయోజనం ఉండాలి కదా! స్థానికంగా ధనవంతులెవరో, దరిద్రులెవరో ముందుగా తెలిస్తే వాళ్లకు కొంత శ్రమకూడా తగ్గుతుంది. శుద్ధ దరిద్రంగా వుండే వాళ్లను వారు విడిచిపెట్టనూ వచ్చును. అందుకోసం ఆ ముఠాదారులు స్థానికులైన చోరశిఖామణుల సాయాన్ని కూడా కోరవలసి వచ్చేది. తమకు వచ్చే లాభంలో కాస్త ముట్టచెబితే, ఆ స్థానికులు తమ ప్రాంతంలోని ధనికులను గురించీ, వారిని పట్టుకొనే పద్ధతిని గురించీ దరుదారులకు వివరించి చెప్పేవారు.

ఆ కాలంలో ఆంధ్రదేశంలోని ఉత్తర ప్రాంతంలో ఈ దోపిడీ దారుల ప్రభావం లక్ష్యంగా తెలిగింది. అప్పుడు ఆ ప్రాంతంలో ముఖ్యమైన స్థానిక చోరశిఖామణి ద్వారా బందార వెంకటస్వామి చాలా ప్రసిద్ధుడు. దయా దాక్షిణ్యాలు అణుమాత్రమూ లేని కఠిన హృదయుడు. అతని పేరు చెప్పితే పిల్లలనుంచి పెద్దల దాకా అందరూ హడలెత్తిపోయేవారు! గువ్వ ముతో గట్టిగా ఒక్కసారి మెడ్డి, ద్వారబంధాలకి పేకలించివేసే మహా బలశాలి కాబట్టే అతను ద్వారబంధాల వెంకటస్వామి అనే పేరు వచ్చింది అని చాలా మంది అంటారు. ముఠాదారులు ఇతనిని ఆశ్రయించి, ఇతని మూలంగా ధనవంతుల ఆచూకీ కనుగొని దోపిడీ చేసేవారు. దండు రావడానికి ఎంతో పూర్వమే దోపిడీ చెయ్యడంలో సిద్ధహస్తుడైన వెంకటస్వామి మరాటీ దండుతో చేరడంతో—ప్రజలు అట్టుడికి పోయినట్టు పోయేవారు.

2

ఆయా స్థలాల్లో స్వైరవిహారం చేస్తూ మరాటీ దండు విశాఖపట్నం జిల్లాలోని విజయనగర ప్రాంతానికి వచ్చింది. విజయ నగరం ఒక చిన్న రాజ్యానికి ముఖ్యపట్టణంగా వుండడం చేతనూ, అక్కడ కొంత సైన్యం వుండడం చేతనూ— ఆ పట్టణంమీద పడితే తమకే గొప్ప ముప్పు కలుగుతుందని తలచి, దండు దానిమీద పడక—కొంచెం దూరంగా తప్పుకొని చుట్టూ ప్రక్కల నున్న గ్రామాల మీదికి వెళ్లదలిచారు.

విజయనగరానికి ఎనిమిది మైళ్ల లోపూనా వున్న రామతీర్థం వాళ్ల దృష్టిని ఆకర్షించింది. ఆ పూరి ప్రక్కనే చాలా కొండలు కూడా వుండటంవలన, ఏమయినా ప్రమాదం సంభవించినట్లయితే దాచిన సక్కలంలో ఆ కొండల్లో దాగుకొన తప్పుకోను కూడా వాళ్ల గ్రహించారు. ఆ గ్రామం నిజానికి పంచవన్నులున్నది గాదు. విజయనగర రాజుగారువుర్లైన శ్రీ అయ్యవార్లం గారువుగా మాత్రం అక్కడ సంపన్న గృహస్థులు. ఆయనకు చరాస్తి కన్నా స్థిరాస్తే యెక్కువ. అయినా ఆయన పోష్యవర్గంలో వున్న పరివారమూనూ, వారి హుందానూ, అతిథ్యభాగ్యతల సత్కారాలను బట్టి చూచినా, ఆయన నిరసిస్తూ వున్న మహా భవనాన్నిబట్టి చూచినా, ఆయన కొన్ని లక్షలకు అధికారి అయి వుండాలని చుట్టుపట్ల వున్నవారి నమ్మకం.

వెంకటస్వామికి ఈ విషయం తెలుసును. అందువల్ల ఈ పూరిమీద పడినట్లయితే వున్నంతలోనా ధనం దొరుకుతుందనీ, ఇలాంటి స్థలానికి దండును తీసుకుని రాడంవల్ల తన వాటాకు బాగా సొమ్ము లభిస్తుందనీ చాలా సంతోషిస్తాడు. విజయనగరం చుట్టుపట్ల వున్న కొన్ని గ్రామాలను దోచుకొంటూ కొద్ది రోజులకు రామతీర్థానికి కూడా దండు దిగబడినది.

మరాటీ దండు చాలా దూరంగా ఉన్నదనగానే—అంటే విశాఖపట్నం ప్రాంతాన వున్నప్పుడే ఆ గ్రామ వాసులకు తెలిసినది. ఆ దండు తప్పకుండా తమ గ్రామం మీదికి వస్తుందని వారు నిశ్చయించారు.

అయ్యవార్లంగా రంటే ఆ వూళ్లో అందరికీ గొప్ప గౌరవం. ఆయన రాజగురువు కావడమే కాకుండా ఉదారహృదయులూ, పరోపకార పరాయణులూ అయి వుండడంవలన జనులకు గొప్ప గౌరవం ఉండడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. ఆయన మాటకు అక్కడ అడ్డు లేదు.

వారందరూ దండు నమ్మూవున్న సంగతిని శ్రీ అయ్యవార్లం గారికి తెలియజేసి, తగిన జాగ్రత్తలో వుండడానికి ఏదయినా సలహా యివ్వాలని ప్రార్థించారు.

అయ్యవార్లం గారు కొంత ఆలోచనలో పడ్డారు.

జనంలో కొంత తెలివైనవారివలె భావిస్తూ వున్న ఒకడు ఆయనకు నమస్కారం చేసి చేతులు తోచి మునివి చేశాను. ఇది ఏలిన వారికి సబబుగా తోచకపోతే మరొక పద్ధతిని ఆలోచించవచ్చును" అన్నాడు సోములు వినయ విధేయతలతో.

"శ్రీరాములవారి జవాబుదారీని కాపాడవలసిన బాధ్యత మన మీద కూడా వున్నది. నీవంటి ధైర్యశాలులు ఇక్కడ వుండి చేయలేని పనిని ఏ పది మందో, పాతికమందో సిపాయీలు ఆరవగలరని నాకు నమ్మకం లేదు. నా మాట వినండి. మంచి బలవంతులూ, ధైర్యసాహసాలూ కలవాళ్లు, ఏభయిమంది సిద్ధంగా వుండి, నేను వర్తమానం పంపిన వెంటనే వచ్చి నేను చెప్పినట్లు జరిగించండి. మన ప్రయత్నాలన్నీ కొన్ని గంటల్లో కార్య రూపం ధరించాలి."

ఇలా అంటూ ఆయన లోగిటిలోకి వెళ్లిపోయారు.

3

తర్వాత రెండు రోజులు గడిచినవి.

ద్వారబంధాల—వెంకటస్వామి అధ్యక్షతన మరాటీ దండు ఆ పూరిలో ప్రవేశించింది. కాని, దోపిడీ లాభం?

పూరిలో ఒక్క వ్యక్తికూడా కానరావడం లేదు. ఇళ్లన్నీ బీగాలు వేసివున్నాయి. తుదకు దేవాలయం తలుపులు కూడా లోపల అడ్డు పడియలు వేసి ఉన్నవి.

పోనీ, దేవాలయంలో జనం అంతా దాగుకొని వున్నారేమో అని పది మంది ముఠాదారులు ప్రాకారపు గోడ అతి కష్టం మీద ఎక్కి లోపలికి దిగి చూచారు. దాని లోపల ఆలయాల తలుపులు అన్నీ బీగాలు వేసి వుండడం తప్ప ఒక్క జీవి అయినా అక్కడ కానరాలేదు. వాళ్లు నిరుత్సాహంతో బయటికి వచ్చారు.

పూరంతా గాలించి వెతకినా ప్రయోజనం లేకపోయింది. ఈ జనం అంతా ఎక్కడికి వెళ్లి నట్టు? అని వాళ్లకు పెద్ద సమస్యగా ఏర్పడినది? మనుష్య లెవరైనా కనబడితే వాళ్లను చావగొట్టి డబ్బు ఉన్న స్థలాలను తెలుసుకొని లూటీ చేయవచ్చు. మనుష్యులే కానరానప్పుడు వాళ్ల కోరిక ఎలా నెరవేరుతుంది?

దండుదారులకు పూరిమీద ఎక్కువ కోపం కలిగింది. దేవాలయం సింహద్వారం దగ్గర ఉన్న వాకిట ఏర్పాటును పగులగొట్టి, కొన్ని పూరి యిళ్లను వాళ్లు నేలమట్టం చేశారు.

దండులో కొందరు చుట్టు ప్రక్కల ఉన్న ప్రదేశాలు తిరుగుతూవుండగా—పూరికి చివర ఒక పూరి గుడిసెలో యీలలుగుతూ వున్న మూడు రాళ్ల మంటమ్మ వారికి కనుపించింది. ఆ పుస్తురాల వల్ల సంగతి తెలుసుకుని వెళ్లి వాళ్లు సంబర పడ్డారు.

ఆమె ఏమాయలూ తెలియని [illegible] పట్టి పెద్దలో వాళ్లని చూచాక 'బాబయ్యా! మీ మీద దిష్టి తగిలేటట్టు చేసి, మా వాళ్లు అందరూ ఎక్కడ పోయారు. బాబయ్యా!" అన్నది దీనంగా.

వాళ్లల్లో ఒకడు "అల్రా! నువ్వు నిజంచెప్పు. నీ వాళ్లూ, తక్కిన పూరి ప్రజలందరూ ఎక్కడికి వెళ్లారో నీకు తెలుసును. చెప్పకపోతావా, నీ ప్రాణాలు పోగొడతాము! సిన్నాకారంగా చచ్చిపోకు వుదార్థం చెప్పు. నువ్వు లుబుసగా నడిచి పెట్టి పోతావా" అని గట్టిగా అన్నాడు.

తక్కిన వాళ్లు అదేవిధంగా అన్నారు.

ఆమె కొంచెంసేపు ఆలోచించి "బాబూ! బాబూ! నాకు తెలియదు. బాబూ! యీ బోడికొండ ఎక్కి ఎంతసేపు అయినా ఎక్కడికి వెళ్లారో నాకు తెలియదా? ఎక్కి రేపోతే దొరికిపోతారు. అయినా వెళ్లారు పోతారు. పర్వాలా?" అని మా మనవడు అంటే 'చచ్చినా లుబుసుడే చస్తాలు నాన్న, యీ సిడిసె పిడిలి ఎంతమాత్రమూ కాదు? అని అన్నాడు. బాబయ్యా! శ్రీరాములవారి కోడు ఇరుకుగా నా కేమీ తెలియదు" అని అన్నది.

[illegible] ఆ కొండ నాలా చెప్పింది. జనే [illegible] బాబయ్యా! గోడలెత్తి [illegible] ఎక్కి [illegible] ఎక్కి [illegible] ఎక్కడ [illegible] ఎక్కి [illegible] ఎక్కి [illegible] ఎక్కి